# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 21 పేజీలు: 4 వెల: రూ.4/- సోమవారం 21 సెప్టెంబర్ 2026 ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్... మాస్కో చరిత్రలోనే అతిపెద్ద డ్రోన్ దాడి

**పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ వేళ అటాక్**

**రాత్రికి రాత్రే వెయ్యికిపైగా డ్రోన్లను ప్రయోగించిన ఉక్రెయిన్**

**ఈ దాడుల్లో ఇద్దరు మృతి, 20 మందికిపైగా గాయాలు**

**రాజధాని మాస్కో లక్ష్యంగా వందలాది డ్రోన్లు ప్రయోగం**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

రష్యా–ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పార్లమెంటర్ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ విరుచుకుపడింది. మునుపెన్నడూ లేని స్థాయిలో రాత్రికి రాత్రే వందలాది డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడుల్లో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. పలు భవనాలు, చమురు శుద్ధి కర్మాగారాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, ఉక్రెయిన్ ప్రయోగించిన చాలా డ్రోన్లను తమ బలగాలు మార్గమధ్యంలోనే అడ్డుకున్నాయని రష్యా ప్రకటించింది.

**మాస్కో ఆయిల్ రిఫైనరీలో పెద్దఎత్తున మంటలు**

అయితే, ఉక్రెయిన్ దాడుల కారణంగా మాస్కో ఆయిల్ రిఫైనరీలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో సమీప ప్రాంతాల్లో భారీగా పొగ ..మిగతా 2లో

## యువత, బహుజనుల కోసం
# ఎవరితోనైనా పోరాడుతా



**కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ**

**కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు**

**అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య**

**అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవిత**

**కొడంగల్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన ..మిగతా 2లో

## దళితుల భూములపై మంత్రి
# పొంగులేటి భరోసా

**దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం..**

**ఆయన మాటలు నమ్మొద్దు: మంత్రి పొంగులేటి**

**కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు**

**భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ**

**కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ**

**దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## కారులో సజీవదహనమైన వైద్యుడు

**సూర్యాపేటలో ఘోర ప్రమాదం**

**డివైడర్‌ను ఢీకొట్టి కారులో చెలరేగిన మంటలు**

**ఖమ్మం న్యూరో సర్జన్ కాసకుర్తి జగదీశ్ సజీవదహనం**

**తలుపులు లాక్ అవ్వడంతో బయటకు రాలేకపోయిన వైద్యుడు**

**సూర్యాపేట సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి, అందులో ప్రయాణిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ సజీవదహనమయ్యారు. ఈ విషాద ఘటన పిల్లలమర్రి శివారులోని హైదరాబాద్–ఖమ్మం జాతీయ రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీశ్, తన కారులో ఖమ్మం వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పిల్లలమర్రి వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు కారు మొత్తం వ్యాపించడంతో డోర్లు లాక్ అయ్యాయి. దీంతో డాక్టర్ జగదీశ్ బయటకు వచ్చే అవకాశం లేకపోయింది. అగ్నిగోళంలా మారిన



కారులో ఆయన మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవదహనమయ్యారు. రహదారిపై వెళ్తున్న ఇతర వాహనదారులు ఈ దృశ్యాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన..

**మూడు రోజులు అప్రమత్తం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు



పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్–దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా మరికొన్ని జిల్లాల్లో గంటకు 50–60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

## స్కూళ్లకు 13 రోజులు, దసరా సెలవులు

**ప్రకటించిన విద్యాశాఖ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

ఏపీ, తెలంగాణలోని విద్యార్థుకు భారీ శుభవార్త అందింది. దసరా సెలవుల లిస్టును తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. తెలంగాణలో ఒకలా.. ఏపీలో మరోలా సెలవులు ఉన్నాయి. ఈ మేరకు విద్యాశాఖలు దసరా సెలవుల లిస్టును విడుదల చేశాయి. దసరా వస్తుందంటే చాలు.. ముందుగా సెలవుల గురించే ఎక్కువ చర్చ జరుగుతూ ఉంటాయి. విద్యార్థులు పండుగ సెలవుల కోసం ఎదురుచూస్తుంటారు. సెలవుల్లో తమ సొంతూర్లకు వెళ్లి కుటుంబంతో సరదాగా గడుపుతుంటారు. ఏపీ, తెలంగాణలో విద్యాసంస్థలకు దసరా సెలవులు ..మిగతా 2లో



# 7వ రోజు ఘనంగా గణనాధులకు పూజలు చేసిన నాయకులు




బుద్వేల్ లో గణనాధులను దర్శించుకున్న పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య లు



హైదర్ గూడ లో పార్వతీ తనయున్నీ దర్శించుకున్న కొలను సుభాష్ రెడ్డి, మ్యాడమ్ రామేశ్వర్ రావు తదితరులు





రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం వినాయకుణ్ణి దర్శించుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ వెంకటేష్ లు

**బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో ఆదివారం వినాయక నవరాత్రి ఉత్సవాల 7వ రోజు వివిధ పార్టీల నాయకులు, మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద ఎత్తున్న గణనాధులను దర్శించుకుని పూజలు చేశారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పత్తికుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయగా, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పత్తికుంట వద్ద భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్, కో కన్వీనర్ ఈ వేణుగోపాల్ లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. మండపాల నిర్వాహకులకు అభినందనలు తెలుపుతు వారిని ప్రోత్సహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ హైదర్ గూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి తో కలసి ఉప్పరపల్లి లో వినాయకులను దర్శిం చుకుని పూజలు చేశారు. వివిధ బస్తీలు, కాలనీలలో జరిగిన పూజా కార్యక్రమాలలో రాజకీయ పార్టీల నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, అక్కెం రాఘవేందర్ యాదవ్, అడికె అర్జున్, పడమటి శ్రీధర్ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి, సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్ లు పాల్గొన్నారు.

# ఒకే రోజు అత్తాపూర్‌లో హోమం, రక్తదానం, అన్నదానం



హోమంలో పాల్గొన్న భక్తులు



రక్త దానం చేస్తున్న యువకులు



అన్న దానం

**బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం) :**

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అత్తాపూర్ సర్కిల్ హైదర్షర్గీడ డివిజన్ పరిధిలోని లక్ష్మీరామ్ హరన్ అపార్ట్మెంట్ లో ఆదివారం ఒకే రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం తెల్లవారు జామున వరుణ దేవుడి కరుణ, శాంతి కోసం గణపతి హోమం, యువకులచే రక్తదాన శిభిరం, మహిళల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇది చూసిన చాలా మంది వారి భక్తి, కాన్సెప్ట్ కు అభినందనలు తెలియజేశారు.

# పత్తికుంటలో 7వ రోజు పెద్ద ఎత్తున గణనాధుల నిమజ్జనాలు





నిమజ్జనాల కోసం సిద్ధం పత్తికుంట వద్ద సిద్ధంగా ఉన్న గణనాథులు ..



పత్తికుంట వద్ద వినాయక నిమజ్జనోత్సవాలలో బి ఆర్ ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మా రెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య లు

**బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం) :**

వినాయక నవరాత్రులలో 7వ రోజైన ఆదివారం మం చినీటి చెరువు గా ఉన్న హనుమాన్ నగర్ పత్తికుంట లో వందల సంఖ్యలో గణనాధులను నిమజ్జనం చేశారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై.శ్రీధర్, కో కన్వీనర్ ఈ వేణుగోపాల్ లు దగ్గరుండి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. జీహెచ్ఎంసీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రాజేంద్రనగర్ జోన్ అధికారులు అభిషేక్, రాజేశ్, రాజేంద్రనగర్ ఏఈ నర్సింహ్మ మూర్తి పత్తికుంట వద్ద నిమజ్జనానికి వచ్చే భక్తులకు, మండపాల నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. పారిశుధ్య నిర్వాహణ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. నిమజ్జన కార్యక్రమాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, కరణం రఘు ముదిరాజ్, వీర్లపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి: 16 మంది అరెస్ట్

## రూ.40,650 నగదు, కార్, 5 బైకులు, 16 మొబైల్ ఫోన్లు స్వాధీనం

**పటాన్ చెరు,సెప్టెంబర్20(నమస్తే ఉదయం)**




గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధి లోని బొంతపల్లి గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 16 మంది జూదరులను అదుపులోకి తీసుకు న్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొంతపల్లి భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఒక మూసి ఉన్న భవనంలో కొందరు డబ్బులతో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో గుమ్మడిదల ఎస్సై సిబ్బందితో కలిసి ఆదివారం అర్ధరాత్రి (సుమారు 12:20 గంటల సమయంలో) ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 16 మంది పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.40,650 నగదు, 16 సెల్‌ఫోన్లు (15 స్మార్ట్‌ఫోన్లు, ఒక నోకియా కీప్యాడ్ ఫోన్), ఒక మారుతి సుజుకి ఎస్-ప్రెస్సో కార్, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించిన అనంతరం, పట్టుబడిన 16 మందిపై టీఎస్ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 కింద క్రైమ్ నంబర్ 203/2026 తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# టి ఎన్జీవోస్ కాలనీలో ఘనంగా విగ్నేశ్వరుడి పూజలు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)**




కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీ పార్కులో ఏపీ అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వరుడి వద్ద పూజలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.ఆదివారం విఘ్నేశ్వరుడి పూజలు ఘనంగా నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలోఅసోసియేషన్ ప్రతినిధులు కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, కాంతారెడ్డి,నాగిరెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్‌లో భక్తిశ్రద్ధలతో శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు

## ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోమం, రక్తదానం అన్నదానం







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.

ఆదివారం ఉత్సవాలలో భాగంగా అత్తాపూర్ సర్కిల్ లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్లో ఒకేరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. తెల్లవారుజామున వరుణ దేవుడి కరుణ, శాంతి కోసం గణపతి హోమం, యువకులచే రక్తదాన శిబిరం, మహిళల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున జరిగాయి.



# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన జిల్లా లీగల్ సెల్ చైర్మన్ గడ్డల రాజేష్

**మిడ్జిల్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను జిల్లా లీగల్ సెల్ చైర్మన్ రాజేష్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న మహేష్ కుమార్ గౌడ్‌కు రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంనియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ముఖ్యంగా పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని రాజేష్ కోరారు.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని పీసీసీ అధ్యక్షుడిని ఆయన కోరారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారికి రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని రాజేష్ వివరించారు.నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు, పార్టీ కార్యకలాపాలు, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలను కూడా ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తించి వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని రాజేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసేలా అవసరమైన ప్రోత్సాహం కల్పించాలని ఆయన కోరారు.



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు మంటలు

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లో చెలరేగిన మంటలు

**బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం):**

అత్తాపూర్ రాంబాగ్ రామాలయం ఎదురుగా ఉన్న మైదానంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో ఆదివారం ఉదయం మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో మంటలు రావడంతో గమనించిన స్థానికులు అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు విషయాన్ని ఫైర్ సిబ్బందికి తెలియజేయగా వారు ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను పూర్తిగా ఆపివేశారు. విద్యుత్ అధికారులు కరెంటు సరఫరా ను నిలిపి వేసి పరిస్థితిని సమీక్షించారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లోనుంచి మంటలు రావడానికి అధిక లోడ్ కారణమై ఉంటుందా.. లేదా మరేదైన సమస్య తో అలా జరిగిందా.. అనే కోణంలో పరిశీలన చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో మంటలు రావడం వల్ల ఎవరికి ఎలాంటి నష్టం జరుగలేదని పోలీసులు తెలిపారు.



# నేడు మైలార్‌దేవ్‌పల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)**

మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని బృందావన్ కాలనీ ఫీడర్‌పై లైన్ మార్చే పని నిమిత్తం ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు ప్రగతి కాలనీ, మైలార్దేవ్పల్లి గ్రామం, బృందావన్ కాలనీ, టాటా నగర్, లాల్ బహదూర్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలుగా చిగురింత పారిజాత నరసింహారెడ్డి

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తాం: పారిజాతా రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి(బాలాపూర్) సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాలాపూర్ మాజీ సర్పంచ్, బడంగ్ పేట్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలుగా నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ...నా సేవలను గుర్తించి ఈ మహత్తర బాధ్యతను అప్పగించిన ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి,అగ్రనేత రాహుల్ గాంధీ కి,కే.సి. వేణుగోపాల్ కి, సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, చల్లా వంశీ చంద్ రెడ్డి కి,జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు.నా కష్టాన్ని గుర్తించి ఈ అవకాశం ఇచ్చిన పార్టీకి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నా వంతు పూర్తి కృషి చేస్తాను. ఈ ప్రయాణంలో నాకు సహకరిస్తున్న జిల్లా నాయకులు, కార్యకర్తలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలకు తెలియజేశారు.


**పారిజాతా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పార్టీ నేతలు, కార్యకర్తలు**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నతమైన పదవికి ఎంపికై, నియమితులైన చిగురింత పరిజాత నరసింహ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ నేతలు,



కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజ సేవయే లక్ష్యంగా వారు చేపట్టిన ప్రయాణం, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ పట్ల వారు చూపిన అంకితభావం, కష్టకాలంలోనూ ప్రజల వెంటే ఉంటూ చేసిన నిరంతర పోరాటం నేడు ఈ అత్యున్నత స్థాయికి చేర్చింది. పారిజాతా రెడ్డి ఈ రాజకీయ ప్రస్థానం ప్రతి కార్యకర్తకు ఒక ఆదర్శం.

రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను గడపగడపకూ తీసుకెళ్తారన్న పూర్తి విశ్వాసం



**PRESS RELEASE**

Hon'ble Congress President has approved the proposal for the appointment of the Presidents of the following District Congress Committees in Telangana, under Sangathan Srijan Abhiyan, with immediate effect.

1. Ramagundam Corporation - Shri MD. Mustafa
2. Ranga Reddy - Smt. Chigirintha Parijatha
3. Sanga Reddy - Shri Patolla Chandrasekhar Reddy

(K. C. Venugopal)



మాకుంది. మీ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలపడుతుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అంకిత బావ నాయకురాలుగా, ప్రజా ప్రతినిధిగా పారిజాతా రెడ్డి ప్రజలకు పార్టీ శ్రేణులకు సేవలు అందిస్తూ అటు ప్రజా సంక్షేమం ఇటు పార్టీ విస్తృత సేవలకు నిరంతరం కృషి చేశారని జిల్లా శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.



### ప్రజా ఉద్యమ పాదయాత్రలో

# ఆత్మీయ పలకరింపు

**నందిగామ శివారులో తీన్మార్ మల్లన్నను కలిసిన జర్పుల భాస్కర్ నాయక్**

**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)**

ప్రజా రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, బహుజనవాది తీన్మార్ మల్లన్న చేపడుతున్న ప్రజా ఉద్యమ పాదయాత్రలో భాగంగా నందిగామ శివారులో ప్రజా సేవకుడు జర్పుల భాస్కర్ నాయక్ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నతో కొద్దిసేపు మాట్లాడి పాదయాత్ర ఉద్దేశాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజల మధ్యకు వెళ్లడం ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులు మరింత స్పష్టంగా తెలుస్తాయని భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, వారి అవసరాలను పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.పాదయాత్రలో ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న తీన్మార్ మల్లన్నను ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ అభినందించారు. ప్రజల గొంతుకను బలంగా వినిపించే కార్యక్రమాలు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ ఆత్మీయ కలయికలో పాదయాత్రకు సంబంధించిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 25న దేశవ్యాప్తంగా

# వందేమాతరం గానం చేద్దాం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 20 (నమస్తే ఉదయం):**



కరీంనగర్‌లోని ప్రతి పాఠశాల, సంస్థ, బహిరంగ ప్రదేశంలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించుదాం.-ఇంజనీర్ కోల అన్నారెడ్డిదేశ సమగ్రత, ఐక్యత, జాతీయ భావనను చాటిచెప్పే విధంగా సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం 11 గంటలకు దేశవ్యాప్తంగా ప్రతి భారతీయుడు ఒకే సమయంలో "వందేమాతరం" గీతాన్ని ఆలపించాలని ఇంజనీర్ కోల అన్నారెడ్డి పిలుపునిచ్చారు.విద్యాభారతీ అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం దేశ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, మనలోని సమగ్రత, ఐక్యత, దేశభక్తి భావాలను చాటిచెప్పే గొప్ప ప్రయత్నం అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలోని ప్రతి పాఠశాలలో, విద్యాసంస్థలో, వివిధ సంస్థల్లో, కార్యాలయాల్లో మరియు బహిరంగ ప్రదేశాల్లో సెప్టెంబర్ 25న ఉదయం 11 గంటలకు వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించాలని ఆయన కోరారు.




# కాసులు వదలనిదే దస్త్రము కదలదు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 20 (నమస్తే ఉదయం):**

రెవెన్యూ శాఖ పరిధిలో పారదర్శకత వేగవంతమైన సేవలు అందించేలా ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్న అధికారులు చిత్తశుద్ధి లేక క్షేత్రస్థాయి కి అందడం లేదు గత ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన ధరణి పోటల్లో భూముల వివరాలు తప్పులతడకగా నమోదు చేశారు దీంతో సమస్య తీరడం అటు ఉంచి రైతులకు కొత్త కష్టాలు మొదలయ్యాయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణి స్థానంలో భూభారతి పోర్టల్ తీసుకొచ్చారు అయినా పరిస్థితి శర మామూలుగానే ఉంది విరాట్ కోసం స్లాట్ బుక్ చేసుకుంటే వారం రోజుల్లో విచారణ చేసి నమోదు చేయాలి భూమిపై ఫిర్యాదులు ఉంటే దరఖాస్తు గారికి తెలిపారు కానీ నెలల తరబడి అధికారులు లాగిన్ లోనే పెండింగ్లో పెడుతున్నారు దీంతో బాధితులు తాసిల్దారు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుంది కరీంనగర్ గ్రామీణ మండలంలో ఒక గ్రామానికి చెందిన వితంతు మహిళ భర్త పేరిట ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు పైకి మార్చేందుకు వారసత్వ పట్టా మార్కెట్ కోసం కుటుంబ సభ్యుల సమ్మతితో గత మార్చి 11న ఫ్లాట్ బుక్ చేసుకున్నారు సంబంధిత అధికారి పరిశీలించి వారం రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా ఆరు నెలలుగా తాసిల్దార్ లాగిన్ లోనే పెండింగ్లో ఉన్నట్లు చూపెడుతుంది. ఇదే మనలానికి చెందిన మరో మహిళ భర్త పేరుపై ఉన్న 3.12 ఎకరాల భూమిని తమ పేరుపై మార్చుడానికి కోరుతూ మే 5న ఫ్లాట్ బుక్ చేసుకున్నారు ఇప్పటివరకు తాసిల్దార్ లాగిన్ పెండింగ్లో ఉన్నట్లు చూపుతోంది పై రెండు ఘటనలు తాసిల్దారు కార్యాలయ సేవలో జాప్యానికి నిదర్శనం

**తనిఖీల్లో తేలిన చర్యలు కరువు**

రెండేళ్ల కిందట నగర శివారు పెద్దపెల్లి రోడ్ లోని మీసేవ కేంద్రంపై అనేక ఫిర్యాదులు దృష్టికి వెళ్లగా విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసిన డబ్బుతో పాటు పని తొందరగా రిజిస్ట్రేషన్ తొందరగా కావాలంటే ఆ మీసేవ సెంటర్ ఏజెంట్ గా మారి అదనంగా కొంత డబ్బు తీసుకొని వెళ్లి తాసిల్దార్ కార్యాలయానికి పంపినట్లు తెలిసి నివేదిక పంపి రెండేళ్లయినా ఎలాంటి చర్యలు లేవు.

అధికారి సేవలో ఏజెంట్లుగా


రైతుల భూములు కొనుగోలు చేసినప్పుడు వారసత్వంగా అందించినప్పుడు గిఫ్ట్ డిడి సమయంలో పట్టా మార్పిడి రిజిస్ట్రేషన్ కోసం మీ సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.


బుక్ చేసుకున్న రోజు నిర్ణయి సమయానికి విక్రయిదారు కొనుగోలుదారితో పాటు ఇద్దరు సాక్షులు తాసిల్దార్ కార్యాలయం లో హాజరు కావాలి.

తాసిల్దార్ కార్యాలయ పరిధిలో కొందరు మీ సేవ కేంద్రం నిర్వాహకులు అధికారికి ఏజెంట్ గా వ్యవహరిస్తారు అన్న ఆరోపణలు ఉన్నాయి

వారి ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పని మాత్రం తొందరగా అవుతుంది. ఎందుకు నిర్ణీత ఫీజ్లతో పాటు కొంత అదనపు సొమ్మును వదిలించుకోక తప్పడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

కొందరు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి అదనంగా డబ్బు తీసుకోవడానికి ఇష్టపడక స్లాట్ బుక్ చేసి పంపిస్తే తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తారిని దరఖాస్తు జాప్యం జరుగుతున్న సంఘటనలు ఉన్నాయి.





# పెద్ద చింతరేవులలో ఉడిపి,పలిమార్ పీఠాధిపతులచే వైభవంగా జగన్నాథ్ దాసుల ఆరాధన

**ఆలయంలో నవగ్రహ, పవమాన హోమాలు, పూజలు..**

**ఆంజనేయ స్వామి వారికి అభిషేక పూజలు...**


**ఈనెల 25 వరకు ఉడిపి పీఠాధిపతుల చాతుర్మాస దీక్షలు.....**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింత రేవులలో 15వ శతాబ్దం నాటి ఆంజనేయస్వామి ఆలయంలో ఉడిపి,పలిపార్ మఠం పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యా దిశ తీర్థ శ్రీపాదులు వారు శ్రీ 1008 శ్రీ విద్య రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు హనుమంతునికి అభిషేక పూజలు వేద మంత్రోచరణాల మధ్య నిర్వహించారు.పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి అన్న ప్రసాదట్రస్ట్ సత్రంలో ఆదివారం నాడు ప్రత్యేకంగా జగన్నాథ దాసుల వారి ఆరాధన పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు.పీఠాధిపతులు శ్రీ సీతా సమేత మూలా రాముల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్వా సాంప్రదాయంలో జగన్నాథ దాసుల ఆరాధన విశిష్టమైందని తెలిపారు.స్వామివారు ప్రవచనంలో జగన్నాథ దాసుల పూర్వ వైభవాన్ని విశిష్టతలను తెలిపారు.దాసుల వారి కీర్తనలు,హరికథ అమృతసార పారాయణము,విష్ణు నామస్మరణ,భజనలు చేయడం ద్వారా భక్తులు వారిని స్మరిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం కావడంతో బెంగళూరు,హైదరాబాద్, ఉడిపి,మంగళూరు,ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం స్వామి వారు నివేదించిన ప్రత్యేక ప్రసాదాలను పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదంతో భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి, ఆద్య మద్వాచారి,భక్తులు మహిళలు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

# చింతరేవుల శ్రీఆంజనేయ స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)**



గద్వాల అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి టి లక్ష్మి పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం చాతుర్మాస్య దీక్ష నిర్వహిస్తున్న ఉడిపి పలుమార్ పీఠాధిపతులు శ్రీ విద్యా దేశ తీర్థ స్వామీజీనీ దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.



# రూ.21వేలు పలికిన గణపయ్య లడ్డు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)**

కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో వినాయక చవితి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా లింగమ్మ వారి కాలనీలో వినాయకునికి సమర్పించే లడ్డూ వేలం పాట ఉత్కంఠ భరితంగా సాగింది. గౌళ్ల పవన్ కుమార్ రూ.21 వేల రూపాయలకు లడ్డు దక్కించుకున్నారు. ఈ లడ్డూ ప్రసాదమును స్వీకరించిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆ విఘ్నేశ్వరుని దయ వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733